TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 154   సోమవారం 27-01-2025   పేజీలు :06   వేల : 05/-

## ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసి తీరుతాము సీఎం రేవంత్

**హైదరాబాద్ ( మన వెలుగు ) జనవరి 26 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ పేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ప్రజాపాలన కొత్త పథకాలను ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామ లబ్దిదారులకు రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను ముఖ్యమంత్రి అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సహా ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.రేవంత్ సర్కార్ ప్రజా పాలనలో మరో ముందడుగు పడింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ పేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ప్రజాపాలన నాలుగు కొత్త పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు సీఎం రేవంత్.మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.



పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ పేదలకు రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో 40 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులను ప్రజల దగ్గరకు పంపిస్తుంటే కొందరు చిల్లర పంచాయితీలు చేస్తున్నారని మండిపడ్డారు రేవంత్ రెడ్డి. ఈ విషయాలను ప్రజలు గ్రహించాలని గుర్తు చేశారు.ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను ఏమనాలని అన్నారు సీఎం రేవంత్. ఆయనకు ప్రజల పట్ల బాధ్యత లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ళలో రాష్ట్ర ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్న సీఎం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలనను అమలు చేసి తీరుతామన్నారు. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు సీఎం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉందన్న సీఎం. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసిందన్నారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.తాను రాష్ట్రం నలుమూలలు తిరిగినా.. కొడంగల్ ప్రజలకు అండగా తన సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటారన్నారు సీఎం రేవంత్. కేసీఆర్ కుటుంబసభ్యుల్లా తమకు పదవులు అవసరం లేదన్నారు. పదవులు లేకపోయినా.. తాము ప్రజలకు సేవ చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు కొత్త పథకాలకు సంబంధించిన కార్యక్రమం మార్చి 31వరకు కొనసాగుతుందని సీఎం రేవంత్ తెలిపారు. అర్హులైన వాళ్లందరికీ పథకాలు అందిస్తామని స్పష్టం చేశారు.

## తెలంగాణలో నాలుగు పథకాలకు శ్రీకారం

**హైదరాబాద్ ( మన వెలుగు ) జనవరి 26 :** తెలంగాణలో నేడు పథకాల జాతర మొదలుకానుంది. రాష్ట్రంలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తోన్న నాలుగు పథకాలకు నారాయణపేట జిల్లాలో శ్రీకారం చుట్టనున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇప్పటికే అన్నిజిల్లాలో ఏర్పాట్లను పూర్తిచేశారు అధికారులు. నేటినుంచి రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని మంత్రులు పేర్కొంటున్నారు.తెలంగాణలో ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి, 500రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టింది. వీటిలో మొదటిది కొత్త రేషన్ కార్డుల పథకం. తెలంగాణ ప్రజలు పదేళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు.రెండో పథకం రైతు భరోసా. సాగుకు అనుకూలమైన భూములకు ఒక్కో ఎకరానికి 12 వేల రూపాయలు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. సాగుకు యోగ్యంకాని భూములకు రైతుభరోసా వర్తించదు. అర్హులైన రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బు జమచేయనుంది.మూడో పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో 12 వేల రూపాయల ఆర్థికసాయాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అందించనుంది రేవంత్ ప్రభుత్వం. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది.ఇక నాలుగో పథకం ఇందిరమ్మ ఇల్లు.



ఇంటి స్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి.. ఇంటి స్థలం లేనిపేదలకు ఇల్లు అందించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చిన తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80 లక్షల 54 వేల దరఖాస్తులు వచ్చాయి.ఈ నాలుగు పథకాలను తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని చంద్రవంచ గ్రామంలో లాంఛనంగా ప్రారంభిస్తారు సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పటికే పథకాల అమలు కోసం ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున నియమించింది ప్రభుత్వం. గ్రామానికి నలుగురు మండల స్థాయి అధికారులను అపాయింట్ చేసింది.పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపింది ప్రభుత్వం. మార్చి 31లోగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు వర్తించేలా ప్రణాళికలు రూపొందించామంది. అసలైన లబ్దిదారులకు అన్యాయం జరగొద్దని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. అనర్హులకు పథకాలు వర్తింపజేస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ విస్తరణ

**హైదరాబాద్ ( మన వెలుగు ) జనవరి 26 :** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సమావేశమైన సందర్భంగా గ్రూప్ రియల్ ఎస్టేట్ అండ్ సప్లై చైన్, యూబీఎస్ ఇండియా చైర్మన్ హెరాల్డ్ ఎగ్గర్ కాన్ఫెడరేషన్ సూయిస్, కాన్ఫెడరేషన్ నిర్వహించిన టీఈపిఏ ఇన్వెస్ట్‌మెంట్ ఈవెంట్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు.స్విట్జర్లాండ్‌లోని అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం, హైదరాబాద్‌లోని తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ని విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో అదనంగా 1,800 మంది ఉద్యోగులను నియమించుకోనున్నారు. శుక్రవారం జ్యూరిచ్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో జరిగిన సమావేశంలో గ్రూప్ రియల్ ఎస్టేట్ అండ్ సప్లై చైన్, యూబీఎస్ ఇండియా చైర్మన్ హెరాల్డ్ ఎగ్గర్ కాన్ఫెడరేషన్ సూయిస్, కాన్ఫెడరేషన్ నిర్వహించిన ఇన్వెస్ట్‌మెంట్ ఈవెంట్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ విస్తరణ ప్రధానంగా హైదరాబాద్‌లో ఫైనాన్స్, కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది.మంత్రి శ్రీధర్ బాబు భారతదేశంలోనే అగ్రగామి జిసిసి హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతున్నందుకు గర్వపడుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ఐటి ఎగుమతులు 30 బిలియన్ డాలర్లను అధిగమించాయని, నగరంలో జిసిసిల వృద్ధి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నడిపించడం కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి) కోసం హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామి కేంద్రంగా ఎదుగుతున్నందున, పెట్టుబడి-స్నేహపూర్వక, సాంకేతికతతో నడిచే, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రాష్ట్రంగా భావిస్తున్నమని అన్నారు.తెలంగాణ ఐటి ఎగుమతులు %వి%30 బిలియన్లను అధిగమించాయని, హైదరాబాద్‌లో జిసిసిల వృద్ధిని చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధికి కొత్త మార్గాలను సృష్టించడం, మా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నడిపించడం లక్ష్యమన్నారు. అయితే యూబీఎస్ కార్యకలాపాల విస్తరణ మా మౌలిక సదుపాయాలు, ప్రతిభపై ప్రపంచ వ్యాపారాలు ఉంచుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. స్విట్జర్లాండ్, ఇతర దేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇన్వెస్ట్ తెలంగాణ సెల్‌తో ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా హెరాల్డ్ ఎగ్గర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో దాని ఉనికిని రెట్టింపు చేయాలనే నిర్ణయమని, ప్రాంతంలో అసాధారణమైన ప్రతిభ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కలిగి ఉందన్నారు. తెలంగాణలో మా ఉనికిని మరింతగా పెంచుకోవడానికి మంచి అవకాశమని, అందుకు సంతోషిస్తున్నామని అన్నారు.

## తెలంగాణపై కేంద్రం వివక్ష

**హైదరాబాద్ ( మన వెలుగు ) జనవరి 26 :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ అవార్డులను ప్రకటించింది. దేశంలో పలు రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను పద్మ అవార్డులకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. క్రీడా రంగం, కళా రంగం, వ్యవసాయం, వైద్య వృత్తిలో సేవలందించిన వారికి పద్మ అవార్డులు వరించాయి. మరోవైపు పద్మ పురస్కారాలపై తెలంగాణ సీఎం రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.పలువురు విదేశీయులను పద్మ అవార్డులు వరించాయి. కువైట్ యోగా ట్రైనర్ అల్ సబాహ్, బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురువు జోనాస్ మాసెట్, నేపాల్ జానపద గాయకుడు నరేన్ గురుంగ్‌ను పద్మ శ్రీ అవార్డులకు ఎంపిక చేసింది కేంద్రం. గోవాకు చెందిన



వంద ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు లిబియా లోబో సర్దేశాయ్‌కి పద్మశ్రీ అవార్డు లభించింది.పద్మ అవార్డులపై అసంతృప్తి వ్యక్తం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. తెలంగాణ నుంచి గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ , గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు లాంటి ప్రముఖులకు పద్మ పురస్కారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అవుతుందన్నారు. వివిధ రంగాలలో వారు గణనీయమైన కృషి చేసినప్పటికీ గుర్తించలేదని.. 4 కోట్లకు పైగా జనాభా ఉన్న తెలంగాణకు%ౌ% ప్రకటించిన 139 అవార్డుల్లో కనీసం 5 అవార్డులు కూడా ఇవ్వలేదంటూ కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేశారు రేవంత్‌రెడ్డి.. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయాలనే యోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్టు సమాచారం ఇదిలాఉంటే.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మ అవార్డులకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తాము ఎంచుకున్న రంగంలో చేసిన కృషి, అంకితభావమే వారిని దేశంలోని ఉన్నత పురస్కారాలకు ఎంపికయ్యేందుకు కారణమయ్యాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పద్మ అవార్డుల గ్రహీతలను దేశవ్యాప్తంగా ప్రశంసలతో ముంచెత్తున్నారు. పలుచోట్ల కేంద్రం తీరుపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నీలి సముద్ర గర్భంలో

## మువ్వన్నెల జెండా రెపరెపలు



విశాఖలో స్కూబా డైవర్లు దేశభక్తిని వినూత్నంగా చాటుకున్నారు. 76 ఏళ్ల గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను సముద్ర గర్భంలో ఆవిష్కరించారు. జాతీయ జెండా నీటిలో రెపరెపలాడింది. నేవీ మాజీ సైబ్ మెరైనర్, స్కూబా ఇన్‌స్ట్రక్టర్ బలరాం నాయుడు నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం ఈ ఘనతను సాధించారు. ఋషికొండ బీచ్ వద్ద సముద్రంలో డైవ్ చేసి దేశభక్తిని చాటారు. ధైర్యం అంకితభావంతో అద్భుతమైన ప్రదర్శన చేశారు.సగర్వంగ జాతీయ జెండాను 45 నిమిషాల పాటు నీటిలో రెపరెపలాడించి దేశభక్తిని చాటారు. గణతంత్ర దినోత్సవ వేళ దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి సముద్రాన్ని, జీవరాసులను కాపాడాలంటూ పిలుపునిచ్చారు. అంతేకాకుండా అడ్వెంచర్ టూరిజనుని ప్రోత్సహిస్తూ ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో బలరాం నాయుడు తో పాటు.. ఆనంద్, సతీష్, నరేష్, రాజు పాల్గొన్నారు. ఇటీవల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 78 అడుగుల లోతు సముద్ర గర్భంలో మువ్వనల జెండాతో దాదాపుగా అరగంట పాటు ప్రదర్శన చేశారు.

# దివ్యాంగురాలి చేత జెండా ఎగరవేత

## - దివ్యాంగులు మానవాళికి ఆదర్శం



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) 26 :** స్థానిక జగిత్యాల పట్టణంలో కృష్ణానగర్ 37 వార్డులో ఆడెపు సత్యనారాయణ వార్డులో గల యువతను, ప్రముఖులను,పలు రాజకీయ నాయకులను సమీకరించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఓ దివ్యాంగురాలిచే మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడెపు సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులు చాలా రంగాలలో పట్టుదలతో కృషితో చాలా ముందంజలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజలు జీవితంలో ఎదగడంతోపాటు దేశ అభివృద్ధికి ,దేశ ఔన్నత్యానికి పాటుపడాలని సూచించారు. కరోనా తర్వాత ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే భారతదేశం పలు రంగాలలో అభివృద్ధి సాధించి ముందుకు సాగుతుందని తెలిపారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వార్డు పెద్దలు, ప్రముఖులు, యువత, మాజీ కౌన్సిలర్ భోగ వెంకటేశ్వర్లు,అనీల్, విజయ్ ,బాలాజీ,రఫీ,సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.


# జగద్గిరిగుట్ట సంజయ్ పురి కాలనీ నూతన కమిటీ ఏర్పాటు

## - కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తాం



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 26 :** కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట సంజయ్ పురి కాలనీ నూతన కమిటీ ఏర్పాటు చేసారు సంజయ్ పురి కాలనీ పెద్దలు, పాత కమిటీ సమక్షంలో ఎలాంటి వివాదాలు, మనస్పర్ధలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా జి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షౌకత్ పాషా, హరి శర్మ, కోశాధికారిగా కిరణ్ కుమార్, అడ్వైసర్లుగా ఎస్ మల్లేష్ గౌడ్, కే శ్రీనివాస్ రావు లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని పాత కమిటీ ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ వంతు గత కొంతకాలంగా కాలనీ అభివృద్ధి కోసం పనిచేశామని, ఇకపై నూతన కమిటీ ఆ బాధ్యతను భుజాల మీద వేసుకొని కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు అందరితో కలిసికట్టుగా ఉంటూ ముందుకు పోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పాత కమిటీ సభ్యులకు, కాలనీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపి ఇకపై కాలనీలో ఉన్న సమస్యలను తమ శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలతో పాటు, కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 26 :** కుత్బుల్లాపూర్ గాజులరామారం మెట్టుకంగూడ 76వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ప్రభుత్వ పాఠశాలలో తీవర్ణ పతకాన్ని ఎగురవేసిన చౌదరిగారి బుచ్చి రెడ్డి అనంతరం పిల్లకు పాఠ్య పుస్తకాలు, అట పాటలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించిచారు ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు బుచ్చి రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది సమరయోధుల ప్రాణ త్యాగల ఫలమే మనకు ఈనాడు ఇలా మనం త్రివర్ణ పథకాన్ని గర్వాంగా ఎగురావేసుకో గలుగుతున్నాం మీరు కూడా దేశ భక్తి మీలో నింపుకొని మంచి విద్యతో పాటు అన్ని ఆటల్లో రంగాల్లో రానించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్ట తీసుకు రావాలి అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హెడ్మాస్టర్ తబిత విజయ టీచర్ మెట్టుకానీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు కాంగ్రెస్ నాయకలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆర్ఐకి ఉత్తమ అవార్డు



**ముథోల్ (మన వేలుగు) జనవరి 26 :** నియోజకవర్గం కేంద్రమైన ముథోల్ లో ని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మండల ఆర్ ఐ నారాయణ రావు పటేల్ కు ఉత్తమ సేవలందించినందుకు రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కార్యాలయం కు వచ్చే ప్రతి ఒక్కరికి ఓపికగా సమాధానం చెప్పి, ప్రజలతో మమేకమై రెవెన్యూ సేవలు అందించడంతో ఆర్ఐ ముందు నుంచే పలువురు మన్ననలు పొందారు. తాజాగా రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవలకు గాను ప్రశంస పత్రం ఆర్ ఐ అందుకోవటంతో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు ,ఆర్ ఐ కి అభినందనలు తెలిపారు. నా సేవలు గుర్తించి ఉత్తమ అవార్డు రావడం తో మరింత బాధ్యతను పెంచిందని ఆర్ఐ చెప్పారు. తాను ఎల్లప్పుడూ తన విధి నిర్వహణ సక్రమంగా నిర్వర్తించి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే



**ముథోల్ (మనవెలుగు) జనవరి 26 :** బైంసా పట్టణ నిర్వహణ క్రమంలో ప్రజాస్వామ్య పరిపాలనకు ప్రతిబింబంగా భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు, గణతంత్ర దినోత్సవాన్ని బైంసా నియోజకవర్గం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జాతీయ జెండా ఆవిష్కరణ బైంసా ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, స్వాతంత్రం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.అంబేద్కర్ సేవలపై ప్రశంసలు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను అభినందిస్తూ, సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం కల్పించడంలో ఆయన కృషి అమోఘమని ప్రశంసించారు. "భారతదేశం ప్రపంచంలోనే అత్యంత గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిచింది అంటే అది అంబేద్కర్ స్ఫూర్తి వల్లనే సాధ్యమైంది" అని వ్యాఖ్యానించారు.నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే రామారావు పటేల్ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో కొనసాగుతూ, వారి అభ్యున్నతికి పాటుపడతామని హామీ ఇచ్చారు.

# ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజాగ్రహం తప్పదు

## - భూమి లేని వ్యవసాయ కూలీలందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 26 :** ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ సర్కార్ పై ప్రజాగ్రహం తప్పదని , అర్హులందరికీ పథకాలు అందించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో రైతు భరోసా, నూతనరేషన్ కార్డులు, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం కొందరికి మాత్రమే ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. దశలవారీగా లబ్ధిదారులకు పథకాలు అందించకపోతే ఆందోళన పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆత్మీయ భరోసా లో అవకతవకలు ఉన్నాయని భూమిలేని ప్రతి కూలికి ఆత్మీయ భరోసా ద్వారా ఆదుకోవాలని అన్నారు బైంసా పట్టణంలో వ్యవసాయ కూలీలు ఉన్నారని, వారికి సైతం పథకం వర్తించేలా చూడాలన్నారు. ఉపాధి హామీకి, ఆత్మీయ భరోసా కు లంకె పెట్టడం సరికాదన్నారు

# యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో

# మోహన్ భగవత్‌పై ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 26 :** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యుఐ నాయకులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్, సురారం పోలీస్ స్టేషన్ సీఐ భరత్ కుమార్, దుండిగల్ ఎస్ఐ శంకర్కు ఫిర్యాదు చేశారు.వివాదాస్పద వ్యాఖ్యలు రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా మోహన్ భగవత్ చేసిన "భారతదేశం నిజమైన స్వాతంత్ర్యం అప్పుడే సాధించింది" అనే వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానించడమే కాకుండా, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని యువజన కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అలాగే, ఆదివాసీలపై "దేశ వ్యతిరేకులు" అనే వ్యాఖ్యలు మత అసహనాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని వారు తెలిపారు. మోహన్ భగవత్‌పై దేశద్రోహం, విద్వేషాలను ప్రోత్సహిం చడం, మరియు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యల కింద కేసులు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు, ప్రతి పౌరుడు ఐక్యంగా స్పందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాచారం మౌనిష్ యాదవ్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శ.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సాంస్కృతిక కార్యక్రమాలు




**ముథోల్ (మన వెలుగు) జనవరి 26:** మండల కేంద్రమైన ముథోల్తోపాటు వివిధ గ్రామాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీకాంత్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివకుమార్, సర్కిల్ కార్యాలయంలో సిఐ జి. మల్లేష్, వెటర్నరీ ఆసుపత్రిలో ఏడి ఏ హెచ్ సురేష్, సామాజిక ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సరోజిని, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్ మహాడే, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు అమీర్ కుస్రు, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గీత, గ్రామపంచాయతీలో ఈవో ప్రసాద్ గౌడ్, వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నర్సయ్య, శిశు మందిర్ లో ప్రధాన ఆచార్యులు సారథి రాజు, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ సునీల్ కుమార్, రబింద్రా ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్, లిటిల్ ఫ్లవర్ లో ప్రిన్సిపల్ నజీబ్ ఖాన్, శ్రీ అక్షరాలో డైరెక్టర్ సుభాష్ పటేల్, శ్రద్ధ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మణ్, గిర్వాని డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ బాలానంద్ దేశ్ముఖ్, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రిన్సిపల్లో గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల స్వాతంత్ర సమరయోధుల వేషధారణ విశేషంగా అకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు పుస్తకాల పంపిణీ




**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) జనవరి 26 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ సెల్ యూత్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలోని శివాజీ నగర్ లో గల జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు యూత్ దోమకొండ రమేష్ ఆర్మూర్ రంజిత్ కోటా నరేష్ శ్రీనాథ్ శేఖర్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన

## - చూపరులను ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 26 :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

# జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి

## 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు


**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**






**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 26 :** 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ....ఎందరో త్యాగధనుల ఫలితం మే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ ,సమానత్వం ,సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డీఎస్పీ రంగారెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ, వేణు ఆర్ఎస్ఐ లు హెడ్ క్వార్టర్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఐటీ రైడ్స్.. నిర్మాతలు, డైరెక్టర్ల ఇళ్లలో సోదాలు



టాలీవుడ్ సినీ నిర్మాతలు, నిర్మాణ సంస్థలపై ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం అధికారుల రైడ్స్ ఎట్టకేలకు ఐదు రోజుల తర్వాత ఇవాళ తెల్లవారుజామున ముగిశాయి. ఈ రైడ్స్‌లో ఆయా నివాసాలు, కార్యాలయాల నుంచి కీలక డాక్యుమెంట్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి వేళ సినిమాల వసూళ్లపై ముఖ్యమైన సమాచారాన్ని కూడగట్టారు. గత మంగళవారం రోజు మొదలైన ఐటీ రైడ్స్ ఒకటి, రెండు రోజుల్లోనే ముగుస్తాయని అందరూ భావించారు. కానీ అనూహ్యంగా అవి శనివారం వరకు కొనసాగాయి. తొలుత మంగళవారం తెల్లవారుజామున ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ యజమానులు యెర్నేని నవీన్, యలమంచిలి రవిశంకర్, మ్యాంగో మీడియా సంస్థ నిర్వాహకుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు మొదలయ్యాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ దిల్ రాజుదే. అందుకే దిల్ రాజును శుక్రవారం రోజు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం నంచి సాగర్ సొసైటీలో ఉన్న ఎస్వీ క్రియేషన్స్ ఆఫీసుకు ఐటీ అధికారులు తీసుకెళ్లారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక డాక్యుమెంట్లు, హార్డ్‌డిస్క్‌లను.. ఆ ఆఫీసులో దిల్ రాజు ఎదుటే ఐటీ అధికారులు పరిశీలించారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతికి వస్తున్నాం, డాకు మహారాజ్, గేమ్ చేంజర్ సినిమాలకు సంబంధించిన లాభాలపై దిల్ రాజును ఐటీ అధికారులు ప్రశ్నించారు. గత రెండేళ్లుగా నిర్మించిన సినిమాల వ్యయం, ఆదాయాలపైనా వారు ఆరా తీశారు. ఆదాయం, పన్ను చెల్లింపుల్లో తేడాలకు సంబంధించి దిల్‌రాజు, ఎస్వీసీ ఆడిటర్, అకౌంటెంట్ స్టేట్‌మెంట్స్‌ను ఐటీ అధికారులు రికార్డ్ చేసినట్లు తెలిసింది. పుష్ప-2 డైరెక్టర్ సుకుమార్, ప్రొడ్యూసర్ నెక్కంటి శ్రీధర్ ఇళ్లు, కార్యాలయాల్లో కూడా రైడ్స్ జరిగాయి. వాస్తవానికి శుక్రవారం నాటికే దిల్ రాజు సహా చాలా మంది ఇళ్లల్లో సోదాలు ముగిశాయి. మరికొంతమంది నివాసాల్లో శనివారం తెల్లవారుజాము వరకు రైడ్స్ కొనసాగాయి. మొత్తం మీద ఐదు రోజుల వ్యవధిలో హైదరాబాద్‌లోని 18 ప్రదేశాల్లో 55 మంది ఐటీ అధికారులు బృందాలుగా ఏర్పడి సోదాలు చేశారు.

# ఎస్ఎస్ఎంబి29 షూటింగ్ ప్రారంభం..



సూపర్ స్టార్ మహేశ్‌బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కబోతున్న ఎస్ఎస్ఎంబి మూవీ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్న అభిమానులు గుడ్ న్యూస్. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ కోసం లోకేషన్స్ సెర్చ్ చేసిన రాజమౌళి ఫైనల్ గా షూటింగ్ ప్రారంభించినట్లు తెలుస్తోంది. తాగాజా ఈ స్టార్ డైరెక్టర్..ఈ మూవీకి సంబంధించిన ఓ ఫన్నీ వీడియోను అభిమానులతో పంచుకున్నారు. సింహాన్ని లాక్ చేసినట్లు పాస్ పోర్ట్ చూపిస్తున్న ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దీనికి మహేష్ బాబు.. ఒక్కసారి కమిట్ అయితే..నా మాట నేనే వినను అనే పోకిరి సినిమాలోని డైలాగ్ తో రిప్లై ఇచ్చారు. దీంతో వీరి కాంబోలో వస్తున్న సినిమా షూటింగ్ ప్రారంభించారని అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. అలాగే, రాజమౌళి ట్వీట్ కు బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా కూడా స్పందించడంతో.. ఎస్ఎస్ఎంబి29లో ఈ బ్యూటీనే హీరోయిన్ అని ఫిక్స్ అవుతున్నారు. మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. కాగా, ఈ మూవీని యాక్షన్ అడ్వెంచర్ సినిమాగా పాన్ వరల్డ్ లెవల్ లో రూపొందిస్తున్నారు మేకర్స్. ఈ చిత్రం ఇండియాతోపాటు పలు విదేశీ భాషల్లోనూ విడుదల చేయనున్నట్లు సమాచారం.

# రెండేళ్లుగా రాసే పద్ధతి పాటిస్తున్నాం

'రైటింగ్ అనేది మీకు సహజంగా వస్తే ఈ రోజు మీరు కృతజ్ఞతతో ఉన్న మూడు విషయాలను రాయండి. అవి పెద్దగా ఉండాల్సిన అవసరం లేదు. కేవలం నిజాయితీగా ఉండాలి. కానీ రాయడం కష్టంగా, బలవంతంగా అనిపిస్తే మీరు బాగా విశ్వసించే వారితో షేర్ చేయండి. అంతేకాదు ఏమీ చేయక పోయినా కొన్నిసార్లు సైలెంట్‌గా కూర్చున్నా చాలు. ఈ చిన్న అభ్యాసం మొదట చాలా సింపుల్‌గా అనిపించొచ్చు. కానీ ప్రతిదీ మీరు చూసే విధానాన్ని మార్చే శక్తిని కల్గివుంటుంది. ఒకసారి ప్రయత్నించండి. ఇది నాకు గేమ్‌ఛేంజర్‌గా మారింది' అని కథానాయిక సమంత అన్నారు. సిటాడెల్ హన్నీ బన్నీ వెబ్‌సిరీస్‌లో ఆమె నటించారు. ఇందులో వరుణ్‌ధావన్‌తో కలిసి మెప్పించారు. ప్రస్తుతం పెద్దగా సినిమాల్లో కనిపించకపోయినా సోషల్‌మీడియాలో పోస్ట్‌లు పెడుతూ తన పర్యటనల సమాచారాన్ని తెలియజేస్తున్నారు. తాజాగా ఆమె చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గత రెండేళ్లుగా తాను పాటిస్తున్న పద్ధతి గురించి అందులో పై విధంగా తెలియజేశారు.

# బాలయ్య అఖండ 2..

## ప్రగ్యతో పాటు ఇంకో హీరోయిన్ కూడా..



బాలయ్య బాబు వరుస హిట్ సినిమాలతో ఫుల్ ఫామ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే సంక్రాంతికి డాకు మహారాజ్ సినిమాతో వచ్చి వరుసగా నాలుగో హిట్ కొట్టాడు. నెక్స్ట్ అఖండ 2 షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నారు. ప్రస్తుతం బాలయ్య లేని సీన్స్ తో అఖండ 2 షూటింగ్ జరుగుతుంది. ఇటీవలే కుంభమేళాలో అఖండ 2 షూటింగ్ జరిగింది. అఖండ సినిమాకు కొనసాగింపుగానే ఈ సినిమా ఉంటుంది. అయితే అఖండ సినిమాలో ఉన్న ప్రగ్య జైస్వాల్ అఖండ 2లో కూడా ఉన్నాను అని ఇటీవల డాకు మహారాజ్ ఈవెంట్స్ లో చెప్పింది. దీంతో అఖండ 2 సినిమాలో బాలయ్య సరసన ప్రగ్య కొనసాగింపు అలాగే ఉంటుందని అంతా ఫిక్స్ అయ్యారు. అయితే తాజాగా ఈ సినిమాలో మరో హీరోయిన్ ఉందని సమాచారం. తెలుగులో ఇటీవల వరుస హిట్ సినిమాలతో సెన్సేషన్ సృష్టించిన మలయాళీ భామ సంయుక్త మీనన్ అఖండ 2 సినిమాలో ఉన్నట్టు తెలుస్తుంది. మలయాళంలో పలు సినిమాలు చేసిన సంయుక్త తెలుగులో భీమ్లా నాయక్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత బింబిసారా, సర్, విరూపాక్ష, డెవిల్.. ఇలా వరుసగా హిట్స్ కొట్టింది. ప్రస్తుతం స్వయంభు సినిమాలో నటిస్తుంది. తాజాగా అఖండ 2 సినిమాలో తీసుకున్నారు అని తెలుస్తుంది. దీంతో ఈ అమ్మడు మరింత బిజీ అయింది. ఇప్పటికే సంయుక్త మీనన్ చేతిలో స్వయంభు సినిమాతో పాటు బెల్లంకొండ శ్రీనివాస్ సినిమా, నారి నారి నడుమ మురారి సినిమాలు ఉండగా ఇప్పుడు అఖండ 2 చేరింది. ఈ సినిమాలు అన్ని కూడా హిట్ టాక్ తెచ్చుకునేలానే ఉన్నాయి. దీంతో సంయుక్త తెలుగులో స్టార్ అవ్వడం గ్యారెంటీ అంటున్నారు.

# హిట్ కొట్టిన విశాల్ సినిమా..




సాధారణంగా సినిమాలు అప్పుడప్పుడు పలు కారణాలతో ఆలస్యం అవుతాయని తెలిసిందే. అలా హీరో విశాల్ మదగజరాజ సినిమా ఏకంగా 12 ఏళ్ళు ఆలస్యంగా రిలీజయింది. విశాల్, సంతానం, వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి, సోనూసూద్ ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన తమిళ్ సినిమా మదగజరాజా. జెమినీ ఫిలిం సర్క్యూట్ నిర్మాణంలో సుందర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. 2013 సంక్రాంతికి రిలీజ్ అవ్వాల్సిన సినిమా పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చి ఇటీవల 2025 సంక్రాంతికి జనవరి 12న తమిళ్ లో రిలీజయింది. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన మదగజరాజ సినిమా తమిళ్ ప్రేక్షకులను మెప్పించి 12 ఏళ్ళ తర్వాత వచ్చినా హిట్ కొట్టింది. తమిళ్ లో పెద్ద సినిమాలు ఏవి సంక్రాంతికి లేకపోవడంతో కలెక్షన్స్ కూడా బాగానే వచ్చాయని సమాచారం. దీంతో ఈ సినిమాని ఇప్పుడు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో కూడా మదగజరాజ అనే టైటిల్ తోనే జనవరి 31న రిలీజ్ చేస్తున్నారు.

# సన్యాసం తీసుకున్న స్టార్ హీరోయిన్..



ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా జరుగుతున్న సంగతి తెలిసిందే. లక్షల మంది సాధువులు అక్కడికి వస్తున్నారు. అనేకమంది కొత్తగా సన్యాసం తీసుకొని సాధువులుగా మారుతున్నారు. తాజాగా ఒకప్పటి స్టార్ హీరోయిన్ సన్యాసం తీసుకొని సాధ్విగా మారిపోవడంతో చర్చగా మారింది. ఒకప్పటి బాలీవుడ్ హీరోయిన్ మమతా కులకర్ణి బాలీవుడ్ లో స్టార్ హీరోల సరసన హీరోయిన్ గా నటించింది. హిందీతో పాటు తమిళ్, తెలుగు, బెంగాలీ, మరాఠీ భాషల్లో దాదాపు 50 సినిమాల్లో నటించింది. తెలుగులో ప్రేమ శిఖరం, దొంగ పోలీస్ అనే సినిమాల్లో నటించింది. 2003 తర్వాత ఈమె సినిమాలకు దూరమైంది. ఆ తర్వాత విక్కీ గోస్వామి అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుంది. అయితే అతను డ్రగ్స్ కేసులో ఇరుక్కోవడంతో అప్పట్నుంచి అతనికి దూరంగా ఉంటున్నట్టు సమాచారం. తాజాగా మమతా కులకర్ణి నిన్న ప్రయాగ్ రాజ్ వచ్చి అక్కడ కుంభమేళా స్నానమాచరించి ఆచార్య మహామండలేశ్వర్ డాక్టర్ లక్ష్మి నారాయణ త్రిపాఠి ఆశీర్వాదం తీసుకొని ఆయన సమక్షంలో సన్యాసం తీసుకొని సాధ్విగా మారింది. అనంతరం ఆమె పేరుని శ్రీ యామై మమతా నందగిరిగా మార్చుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మమతా సన్యాసం తీసుకున్న తర్వాత కూడా కాషాయ దుస్తుల్లో సాధ్విగా పలు వీడియోలను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంది.

# త్రిపుల్ బ్లాక్‌బస్టర్ అంటున్నారు



వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ కాంబోలో రూపొందిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై, విశేష ప్రేక్షకాదరణతో రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. అంతేకాకుండా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ బాక్సాఫీస్ సంభవం పేరుతో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ, '''సంక్రాంతికి వస్తున్నాం' సక్సెస్ అనేది వండర్ ఫుల్ హ్యాపీ ఫీలింగ్. సంక్రాంతికి హానెస్ట్‌గా ఓ ఫ్యామిలీ సినిమా ఇవ్వాలని అనుకున్నాం. కానీ ఆడియన్స్ సినిమాని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళారు. చాలా సపోర్ట్, ఎంకరేజ్‌మెంట్ ఇచ్చారు. హిట్ కాదు.. ట్రిపుల్ బ్లాక్‌బ్లాక్ బస్టర్ అంటున్నారు. ఈ సినిమాకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థ్యాంక్స్' అని అన్నారు. 'మా సినిమాని ఇంతమంది చూసి అప్రిషియేట్ చేయడం, రెవెన్యూ సైడ్ కూడా మేము ఊహించనిదాని కంటే అద్భుతంగా రావడం చాలా ఆనందంగా ఉంది. వచ్చిన ప్రతి రూపాయి ప్రేక్షకుడి నవ్వుతో రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సక్సెస్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఫ్యామిలీ సినిమాలకి ఉన్న స్ట్రెంత్‌ని ఈ సినిమా మరోసారి నిరూపించింది' అని దర్శకుడు అనిల్ రావిపూడి చెప్పారు. సంగీత దర్శకుడు భీమ్స్ మాట్లాడుతూ, 'దర్శకుడు అనిల్ ఓ లైబ్రెరీ. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. చాలా చిన్న, చిన్న పదాలని ఎంత అందంగా పట్టుకోవచ్చో తెలుసుకున్నాను. ఈ సినిమా నాకు ఓ అమ్మలాంటి జ్ఞాపకం. ఈ సినిమాతో ప్రతి గడపకు వెళ్ళగలిగాను. ప్రేక్షకుల ప్రేమకు ధన్యవాదాలు' అని తెలిపారు.

# అద్భుతమైన ఫీచర్లతో కెట్రా ఎలక్ట్రిక్ కార్

ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ కెట్రా అద్భుతమైన ఫీచర్లతో వినియోగదారులను బాగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ కారు ప్రత్యేకతలు ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగిపోయిన విషయం తెలిసిందే. ద్విచక్ర వాహనాలు మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ కార్ల వినియోగం కూడా పెరిగింది. దానికి అనుగుణంగా ఇప్పటికే చాలా రకాల కంపెనీలో మార్కెట్లోకి ఎన్నో రకాల ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ హ్యుందాయ్ కంపెనీ నుంచి క్రెటా ఎలక్ట్రిక్ అనే కారు విడుదల అయ్యింది. ఢిల్లీలో జరిగిన భారత్ మోబిలిట్ గ్లోబల్ ఎక్స్ పో 2025లో క్రెటా ఎలక్ట్రిక్ కారును హ్యుందాయ్ విడుదల చేసింది.



42 కేడబ్ల్యూహెచ్, 51.4 కేడబ్ల్యూహెచ్ అనే రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లతో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కారును పూర్తిగా 42 కేడబ్ల్యూహెచ్ తో చార్జ్ చేస్తే 390 కిలో మీటర్లు ప్రయాణిస్తుందట. అలాగే 51.4 కేడబ్ల్యూహెచ్ మోడల్ కారులో 473 కిలో మీటర్లు ప్రయాణం చేయవచ్చుట. 11 కేబ్ల్యూ ఏసీ చార్జర్ తో 4 నుంచి 4.30 గంటల్లోపు బ్యాటరీలను చార్జింగ్ చేసుకోవచ్చు. అదే 50 కేడబ్ల్యూ డీసీ ఫాస్ చార్జర్ తో గంటలో పది నుంచి 80 శాతం, 100 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ చార్జర్ తో 39 నిమిషాల్లో చార్జింగ్ అవుతుందట. ఈ కారు మనకు హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ కారు ఎగ్జిక్యూటివ్, స్మార్ట్, స్మార్ట్, ప్రీమియం, ఎక్సలెన్స్ లాంగ్ రేంజ్ వంటి ఐదు రకాల వేరియంట్ లలో లభిస్తుందట. వీటిలో స్మార్ట్, ప్రీమియం, ఎక్సలెన్స్ లాంగ్ రేంజ్ వేరియంట్లను ఎంచుకున్న ఖాతాదారులు 11 కేడబ్ల్యూ కనెక్ట్ చేయబడిన వాల్ బాక్స్ చార్జర్ ను ఇన్ స్టాలేషన్ తో సహా రూ.73 వేలకు పొందవచ్చుట. వేరియంట్ల వారీగా ధరల వివరాలు ఇలా ఉన్నాయి. మరి ఆ వివరాల్లోకి వెళితే.. ఎగ్జిక్యూటివ్ 42 కేడబ్ల్యూహెచ్ రూ.17.99 లక్షలుగా ఉంది. స్మార్ట్ 42 కేడబ్ల్యూహెచ్ రూ.18.99 లక్షలు కాగా, స్మార్ట్ 42 కేడబ్ల్యూహెచ్ రూ.19.49 లక్షలుగా ఉంది. ఇక ప్రీమియం 42 కేడబ్ల్యూహెచ్ రూ. 19.99 లక్షలుగా ఉంది. స్మార్ట్ 51.4 కేడబ్ల్యూహెచ్ రూ.21.49 లక్షలు కాగా, ఎక్సలెన్స్ లాంగ్ రేంజ్ 51.4 కేడబ్ల్యూహెచ్ రూ.23.49 లక్షలుగా ఉంది.

# బడ్జెట్‌కు ముందు హల్వా వేడుక ఎందుకు..?

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ 2025-26 తయారీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. అందులో భాగంగా హల్వా వేడుకను నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో పార్లమెంట్ నాంబ్లాక్ లో ఈ వేడుకను నిర్వహించారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్దెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే వివిధ వర్గాల వారితో సమావేశమై.. బడ్జెట్ కూర్పుపై చేసిన కసరత్తు ముగిసింది. ఇక బడ్జెట్ కాపీలు ముద్రణకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుకను నిర్మలా సీతారామన్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర బడ్జెట్ కు సన్నాహకంగా చేసే సంప్రదాయ హల్వా వేడుకను ఢిల్లీలోని ఆర్థిక శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ హల్వా కలిపి



ముద్రణా పనుల్లో పాల్గొనే ఉద్యోగులందరికీ పంచారు. ఇదిలా ఉంటే ఏటా బడ్జెట్‌కు ముందు సంప్రదాయం ప్రకారం కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుక నిర్వహిస్తారు. దీని వెనుక ఉన్న కారణం చూస్తే ఏటా బడ్జెట్ ప్రతులకు సంబంధించిన ముద్రణ వ్యవహారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. బడ్జెట్ ప్రతుల ముద్రణలో పాల్గొనే సిబ్బంది మొత్తం, ముద్రణ పూర్తి అయి, పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశ పెట్టే వరకూ వారంతా ఆర్థిక శాఖ కార్యాలయంలోని నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. ఆ సమయంలో వారు ఇంటికి కూడా వెళ్లారు. వారు బయటి ప్రపంచంతో సంప్రదించేందుకు ఫోన్ కూడా అందుబాటులో ఉండదు. అయితే ముద్రణ పనిలో ఆర్థిక శాఖ సిబ్బంది నిమగ్నం కావడానికి ముందు వారికి తీపి తినిపించాలనే ఉద్దేశంతో హల్వా చేయడం ఆచారంగా వస్తోంది. హల్వాను భారతీయ ప్రత్యేక వంటకంగా పరిగణిస్తారు. అందుకే హల్వా తయారీతో బడ్జెట్ ప్రతుల ముద్రణ ప్రారంభిస్తారు. ఈ బడ్జెట్ పత్రాల ముద్రణ చాలా పకడ్బందీగా కొనసాగుతుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో నిఘా నీడలో ఆర్థిక మంత్రిత్వ శాఖ బేస్‌మెంట్‌లో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ లో వీటిని ముద్రిస్తారు.

# అదానీకి శ్రీలంక సర్కారు షాక్...!

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబం?ధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూణెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం



కుదుర్చుకుంది. అదానీ గ్రూప్ ఈ వార్తలను ఖండించింది. అవి పూర్తిగా తప్పుడు, పక్కదోవ పట్టించే కథనాలేనని తన ప్రకటనలో పేర్కొంది. "ప్రాజెక్టు పూర్తిగా రద్దు కాలేదు. సాధారణ సమీక్ష ప్రక్రియలో భాగంగా శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం గత సర్కారు హయాంలో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పంద చార్జీలను పునః సమీక్షించాలని నిర్ణయించింది. శ్రీలంక పునరుత్పాదక రంగంలో 100 కోట్ల డాలర్ల (రూ.8,600 కోట్లు) పెట్టుబడులు పెట్టడంతో పాటు ఆ దేశ హరిత ఇంధన రంగం, ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే విషయంలో తమ గ్రూప్ కట్టుబడి ఉంద"ని అదానీ గ్రూప్ అధికారిక ప్రతినిధి పేర్కొన్నారు.

# ఇంగ్లండ్‌తో రెండో టి20..

ఒగ్లండ్‌తో శనివారం చెన్నై వేదికగా జరుగనున్న రెండో టి20కి టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. కోల్‌కతాలో జరిగిన మొదటి టి20లో భారత్ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లోనూ అదే సంప్రదాయాన్ని కొనసాగించాలనే పట్టుదలతో ఆతిథ్య జట్టు ఉంది. కిందటి పోరులో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమష్టిగా రాణించింది. బౌలర్లు అద్భుత ప్రతిభతో ఇంగ్లండ్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో సఫలమయ్యారు. స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌లు బంతిని తిప్పేసారు. వీరి బౌలింగ్ ధాటికి ఇంగ్లీష్ బ్యాటర్లు ఎదురు నిలువలేక పోయారు. ఈ మ్యాచ్‌లో కూడా బౌలర్లపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. అర్ష్‌దీప్ మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. అతను విజృంభిస్తే ఇంగ్లండ్ బ్యాటర్లకు కష్టాలు ఖాయం. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌లు కిందటి మ్యాచ్‌లో అద్భుతంగా రాణించారు. ఈ మ్యాచ్‌లో కూడా అదే జోరును కొనసాగించాలనే పట్టుదలతో ఉన్నారు. రవి బిష్ణోయ్ వికెట్లను సాధించక పోయినా పొదుపుగా బౌలింగ్ చేసి ఇంగ్లండ్ బ్యాటర్లను కట్టడి చేశాడు. ఇక బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ జట్టుకు కీలకంగా మారాడు. తొలి టి20లోఅభిషేక్ ఆకాశమే హద్దుగా చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో అభిషేక్ 34 బంతుల్లోనే 79 పరుగులు చేశాడు.

# ఉబెర్, ఓలాలకు నోటీసులు


ఉబెర్, ఓలా యాప్‌లు చాలా ఫేమస్. వీటిని నిత్యం కోట్లాది మంది వినియోగిస్తుంటారు. అయితే తాజాగా ఆ రెండు క్యాబ్ సర్వీసుల కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఉబెర్, ఓలాలకు కేంద్ర వినియోగదారుల శాఖ నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఎఫెక్టు వల్లే ఈ నోటీసులు ఇచ్చింది. ఉబెర్, ఓలా యాప్‌ల ద్వారా ప్రజలు కార్లు, ఆటోలు, బైక్ రైడ్‌లను బుక్ చేసుకుంటారు. మనం ప్రయాణించే దూరాన్ని బట్టి ఆ యాప్‌లు రైడ్ ధరను నిర్ణయిస్తాయి. అయితే ఈ ధర అనేది ఫోన్ రకాన్ని బట్టి మారిపోతోందని కేంద్ర వినియోగదారుల శాఖకు కంప్లయింట్స్ వెల్లువెత్తాయి. ప్రయాణ దూరం, రూట్ ఒక్కటే అయినా.. రైడ్ ధర ఐఫోన్లలో ఒక రకంగా, ఆండ్రాయిడ్ ఫోన్లలో మరో రకంగా చూపిస్తోందని ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. తక్కువ రేటు ఫోన్లలో ఓ రకంగా, ఎక్కువ రేటు ఫోన్లలో మరో రకంగా రైడ్ ధరను చూపించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై సోషల్




మీడియా వేదికగా నెటిజన్ల మధ్య వాడివేడి చర్చ సాగింది. చివరకు దీనిపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) చర్యలకు ఉపక్రమించింది. ఒకే ప్రయాణ సర్వీసుకు రెండు వేర్వేరు ధరలను ఎలా నిర్ణయిస్తున్నారో వివరణ ఇవ్వాలని ఉబెర్, ఓలాలను నిలదీసింది. ఒకే రూట్, ఒకే దూరానికి సంబంధించిన ప్రయాణ ధరల్లో వ్యత్యాసం ఉందని స్పష్టంగా అర్థమవుతోందని సీసీపీఏ వెల్లడించింది. ఛార్జీల విషయంలో నిజాయితీ, పారదర్శకతను తీసుకొచ్చేందుకు సరైన వివరణతో తమ ఎదుటకు రావాలని ఉబెర్, ఓలాలను సీసీపీఏ ఆదేశించింది. ఈ మేరకు వివరాలను తెలుపుతూ కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. ఇటీవలే ఢిల్లీకి చెందిన రిషబ్ సింగ్ అనే వ్యక్తి ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టాడు. "క్యాబ్ సర్వీసులు అందించే ఉబెర్ సంస్థ ఫోన్లను బట్టే కాదు, అందులో ఉన్న బ్యాటరీ పర్సంటేజీని బట్టి కూడా ఛార్జీల్లో వ్యత్యాసాన్ని చూపిస్తోంది. రెండు ఆండ్రాయిడ్, రెండు ఐఓఎస్ డివైజులను వినియోగించి దీన్ని మేం గుర్తించాం. అన్ని డివైజుల్లోనూ ఒకే అకౌంట్‌తో లాగిన్ అయి.. ఒకే ప్రదేశానికి రైడ్ బుక్ చేసినప్పుడు ఫేర్‌లో ఈ తేడాను గుర్తించాం" అని రిషబ్ సింగ్ రాసుకొచ్చాడు. ఈ తరహా ఫిర్యాదులపై సోషల్ మీడియాలో బాగా చర్చ జరగడంతో కేంద్ర సర్కారు రంగంలోకి దిగింది.

# చెక్కుపై నల్ల ఇంక్‌తో సంతకం చేయకూడదా..?


చాలా మంది డబ్బుల విషయంలో ఇతరులకు చెక్‌ను ఇస్తుంటారు. చెక్‌పై సంతకం చేసేటప్పుడు రిజర్వ్ బ్యాంక్ నియమ నిబంధనలు రూపొందించింది. అయితే సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. చెక్‌పై బ్లాక్ ఇంక్ పెన్‌తో సంతకం చేస్తే చెల్లదని, అలా చేయకూడదని వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. అందులో కొన్ని నిజాలు ఉంటాయి.. మరి కొన్ని అబద్దాలు కూడా ఉంటాయి. వీటితో పాటు తప్పుడు సమాచారం కూడా సృష్టించి ప్రచారం చేస్తున్నారు. అయితే చెక్కుపై నల్ల సిరాతో సంతకం చేయకూడదు, అలా చేస్తే చెక్ చెల్లదని, ఇదీ ఆర్‌బీఐ మార్గదర్శకాలు అంటూ ఓ పోస్ట్ వైరల్‌గా మారింది. ఈ వైరల్ పోస్ట్‌పై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఖాతా స్పందిస్తూ అది తప్పుడు సమాచారమని స్పష్టం చేసింది. నల్ల ఇంకుతో చెక్కులు రాయకూడదని ఆర్బీఐ ఆదేశించిందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు



హల్ చల్ చేస్తున్నాయి. ఇది పూర్తిగా తప్పుడు సమాచారం. "చెక్‌పై రాయడానికి అటువంటి రంగు ఇంక్ ఉవయోగించాలని =దీ× ఎటువంటి మార్గదర్శకాలను జారీ చేయలేదు" అని౹ా×దీ ఫాక్ట్ చెక్ తన ఎక్స్-పోస్ట్‌లో పేర్కొంది. ఆర్బీఐ చెక్ ట్రంకేషన్ సిస్టమ్ ప్రకారం, చెక్‌పై రాసేటప్పుడు స్పష్టంగా, శాశ్వతమైన ఇంక్‌ని ఉపయోగించాలి. ఇది రాసిన దానిని మార్చదు. ఇది ఆర్‌బీఐ మార్గదర్శకాల్లో పేర్కొన్న నిబంధన. అయితే చెక్కులో నిర్దిష్టమైన ఇంకు రంగులు రాయాలని ఎక్కడా పేర్కొనలేదు. మరో వాస్తవం ఏమిటంటే, చెల్లింపుదారుడి పేరు, వారికి ఇవ్వాల్సిన డబ్బు చెక్కుపై సంఖ్యలు, అక్షరాలతో రాయాలి. ఒకసారి రాసిన తర్వాత మార్చలేము. అటువంటి టాంపర్డ్ లెటర్, నంబర్‌తో కూడిన చెక్కు బ్యాంకుచే తిరస్కరించబడుతుంది. మీరు చెక్కు జారీ చేసేటప్పుడు ఏదైనా తప్పుగా గుర్తించినట్లయితే, దాన్ని సరిదిద్దడానికి బదులుగా, కొత్త చెక్కును జారీ చేయండి.

# ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్...!

భారత కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాలతో కూడిన మెగా డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు బ్లూంబర్గ్ కథనం పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని డేటా సెంటర్ల మొత్తం సామర్థ్యం ఒక గిగావాట్ లోపే. రిలయన్స్ ఏకంగా 3 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు వ్యయం 2,000-3,000 కోట్ల డాలర్ల (రూ.1.72-2.58 లక్షల కోట్లు) స్థాయిలో ఉండవచ్చని అంచనా. అంతేకాదు, సామర్థ్యం పరంగా, ప్రపంచంలో ఇదే అతిపెద్ద




డేటా సెంటర్ కానుంది. జామ్‌నగర్‌లో రిలయన్స్‌కు చెందిన ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్దది. త్వరలో ప్రాంతం మరో భారీ కేంద్రానికి వేదిక కాబోతోందన్నమాట. రిలయన్స్ ఏర్పాటు చేయబోయే భారీ డేటా సెంటర్‌కు అమెరికన్ టెక్ దిగ్గజం ఎన్‌విడియా తన అత్యాధునిక బ్లాక్‌వెల్ ఏఐ చిప్‌లను సమకూర్చనుంది. ఇందుకోసం ఎన్‌విడియాతో ఆర్ ఐఎల్ గత ఏడాది అక్టోబరులోనే ఒప్పందం కుదుర్చుకుంది.

# గాయంతో జకోవిచ్ ఔట్

ప్రతిష్ఠాత్మకమైన ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ జన్నిక్ సిన్నర్ (ఇటలీ), రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వరేవ్ (జర్మనీ) ఫైనల్‌కు చేరుకున్నాడు. ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) సెమీస్ పోరు అర్ధాంతరంగా నిష్క్రమించాడు. జ్వరేవ్‌తో జరిగిన సెమీస్ సమరంలో జకోవిచ్ గాయానికి గురయ్యాడు. దీంతో అతను మధ్యలోనే మైదానాన్ని వీడాల్సి వచ్చింది. అప్పటికీ జ్వరేవ్ 76 ఆధిక్యంలో ఉన్నాడు. ఆరంభం నుంచే పోరు నువ్వానేనా అన్నట్టు సాగింది. ఇటు జ్వరేవ్ అటు జకోవిచ్ సర్వం ఒడ్డి పోరాడారు.దీంతో పోరులో హెూరాహెూరీ తప్పలేదు. ఇద్దరు అసాధారణ ఆటను కనబరచడంతో పోరు యుద్ధాన్ని తలపించింది. ఇద్దరి మధ్య ఆధిపత్యం తరచూ చేతులు మారుతూ వచ్చింది. అయితే జ్వరేవ్ మాత్రం చివరి వరకు నిలకడగా ఆడుతూ సెట్‌ను దక్కించుకున్నాడు. కానీ రెండో సెట్ ఆరంభానికి ముందు జకోవిచ్ గాయం తిరగబడింది. గాయం తీవ్రత అధికంగా ఉండడంతో ప్రత్యర్థి జ్వరేవ్‌కు వాకోవర్ ఇచ్చాడు. దీంతో జ్వరేవ్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. మరోవైపు రెండో సెమీస్‌లో సిన్నర్ అలవోక విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు.అమెరికాకు చెందిన 21వ సీడ్ బెన్ షెల్టన్‌తో జరిగిన పోరులో సిన్నర్ 76, 62, 62తో షెల్టన్‌ను ఓడించాడు. తొలి సెట్‌లో సిన్నర్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఈ సెట్ టైబ్రేకర్ వరకు వెళ్లింది. ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన సిన్నర్ సెట్‌ను దక్కించుకున్నాడు. ఇక తర్వాతి రెండు సెట్లలో సిన్నర్‌కు ప్రత్యర్థి నుంచి ఎలాంటి పోటీ ఎదురు కాలేదు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సిన్నర్ అలవోక విజయంతో ఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. సిన్నర్ కిందటిసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.